01ATP17FF_01ATP17FF.qxd 17-02-2023 PM 11:15 Page 1



అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 18 ఫిబ్రవరి 2023 పేజీలు : 04

# శ్రీశైలంలో అన్న సేవా కార్యక్రమం నిర్వహించిన టిడిపి నేత పిజెఆర్

**- శ్రీశైల బ్రహ్మోత్సవాలలో పుర వీధులలో ఏడు అడుగుల శివలింగానికి పూలాభిషేకం**



పాదయాత్ర నిర్వహిస్తున్న పిజెఆర్



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త బ్యూరో**

మహాపుణ్య క్షేత్రం శ్రీశైలంకి వచ్చిన శివభక్తుల కోసం అన్న సేవా కార్యక్రమం నిర్వహించామని పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. గుంతకల్ నియోజకవర్గానికి చెందిన పిజెఆర్ సోషల్ సర్వీస్‌ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి అనంతపురం నుంచి శ్రీశైలంకి ఫిబ్రవరి 3న బయల్దేరి ఫిబ్రవరి 16వ తారీఖు శ్రీశైలంకు చేరుకున్నారు. 300 కిలోమీటర్లు 14 రోజులు పాదయాత్ర చేశానన్నారు. అనంతరం పాదయాత్ర ముఖ్య ఉద్దేశం లోక కళ్యాణార్థం కోసం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, రైతులు ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని, అరాచక పాలన పోయి అభివృద్ధి పాలన రావాలంటే నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని పాదయాత్ర చేశానన్నారు. శివరాత్రి సందర్భంగా శ్రీశైలంకి పెద్ద ఎత్తున పాల్గొటున్న భక్తుల కోసం బాల గణేష్ వనంలో అన్న సేవా కార్యక్రమం నిర్వహించానన్నారు. నాలుగు రోజులపాటు ఉదయం మధ్యాహ్నం రాత్రి అన్న సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నానన్నారు. ఏడు అడుగుల శివలింగంలో 108 శివలింగాలు కలిగిన శివలింగాన్ని శ్రీశైలం పురవీధులలో పులాభిషేకం చేసుకుంటూ ఉత్సవాలలో పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి పర్యవేక్షణ కొరకు ప్రత్యేక టీమ్‌లు

**- ఎంపిడిఓ నేతృత్వంలో మండలానికో పర్యవేక్షణ టీమ్ ఏర్పాటు**
**- మున్సిపాలిటీలను కలుసుకుని మొత్తం 39 టీములు**
**- అదనంగా నియోజకవర్గానికొక చెప్పున 8 ప్లయింగ్ స్క్వాడ్లు : జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసి) కేతన్‌గార్గ్**

**అనంతపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసి) కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ (ఎఫ ఏసి) కేతన్‌గార్గ్‌ప్రెస్ మీట్ నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 09వ తేది ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన రోజు నుంచి ఎన్నికల కోడ్ అమలులో ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలును పర్యవేక్షించేందుకు టీంలు ఏర్పాటు చేశామన్నారు. ఎంపిడిఓల నేతృత్వంలో మండలానికొక టీమ్ ఏర్పాటు చేశామన్నారు. మున్సిపాలిటీలతో కలుపుకుని జిల్లాలో మొత్తం 39 టీంలు నిరంతరం కోడ్ అమలును పర్యవేక్షిస్తున్నాయన్నారు. ఇవిగాక అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 8 ప్లయింగ్ స్క్వాడ్లు నియమించామన్నారు.

**ప్రశాంతంగా కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ**

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటి వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు రెండు నామినేషన్లు, పట్టభద్రుల ఎమ్మెల్సీకి 6 నామినేషన్లు అందాయన్నారు. జిల్లాలో పట్టభద్రుల ఎన్నికకు 84 కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు 33 కేంద్రాలు, స్థానిక సంస్థల ఎన్నికకు 3 కేంద్రాలు ఎంపిక చేశామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులు ఎన్నికల నియమావళి ప్రకారం నడుచుకోవాలన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక విధానంలో జరిగే ఎన్నికలలో ఓటు వేసే విషయంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుకు పరిమితి లేదని, అయితే ప్రతి అభ్యర్థి ప్రత్యేక బ్యాంకు అకౌంటు తెరవాల్సి ఉంటుందన్నారు. అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. అయినప్పటికీ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తచర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రిదేవి, డిఎస్పీ ప్రసాద్‌రెడ్డి, సిఐ రవిశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ కేతన్‌గార్గ్

# శైవ క్షేత్రాల్లో పటిష్ట భద్రత

## ఎస్‌పిరాహుల్‌దేవ్ సింగ్

**పుట్టపర్తి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలందరికీ జిల్లాఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో శివరాత్రి పర్వదినాన్ని జరుపుకోవాలని, ఆకాంక్షించారు. జాగరణ, శివపార్వతుల కళ్యాణం, తదితర వేడుకల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా శైవ దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మహా శివరాత్రి ఉత్సవాలు జరిగే దేవాలయాలు, ప్రదేశాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో భాగంగా అల్లువారిపల్లి, కాటి కోటేశ్వర దేవాలయం, హైమావతి మంజునాథ స్వామి దేవాలయం, మడకశిర చంద్రమౌళేశ్వర స్వామి దేవాలయం, అగళి శంకరేశ్వర దేవాలయం, ధర్మవరం శ్రీకాశీ విశ్వనాథ స్వామి దేవాలయం, సుంకేపల్లి వీరనారప్ప స్వామి దేవాయలం, తిమ్మమ్మ మర్రిమాను, నారాయణ స్వామి దేవాలయంల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తుతో పాటు ఆయా పరిసర ప్రాంతాలలో దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా వేయాలని ఎస్‌పి సూచించారు. మొబైల్ సెక్యూరిటీ హ్యాండ్ హోల్డ్ డివైజ్ (పాపిల్లాన్‌మొబైల్ డివైజ్) ద్వారా అనుమానితులను తనిఖీ చేయాలని, జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ఆదేశించారు.



ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

**పోలీస్ తర్ఫీదు ప్రత్యేకశిక్షణను సద్వినియోగం చేసుకోండి**

ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు పోటీపడుతున్న అభ్యర్థులు పోలీస్ ఉద్యోగాల కొరకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ఒక ప్రకటనలో కోరారు. శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంమైన పుట్టపర్తిలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఈ నెల 20 నుండి తర్ఫీదు ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెడుతున్నట్లు తెలియజేశారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు పోటీపడే అభ్యర్థుల కోసం స్త్రీ, పురుషులకు వేరువేరుగా ఈ వెంట్స్ నిర్వహించుకునేందుకు గ్రౌండ్ ప్రాక్టీస్ చేయించడం జరుగుతుందన్నారు. ప్రవేశ పోటీ అభ్యర్థులకు మైదానం లేమి లేకుండా తగిన ఏర్పాటు చేశామన్నారు. ఈ సదవకాశాన్ని ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, జిల్లానుండి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ప్రతి రోజూ ఉదయం 06:00 గంటల నుండి 08:00 గంటల వరకు, సాయంత్రం 04:00 గంటల నుండి 06:00 గంటల వరకు పోలీస్ గ్రౌండ్‌లో 1600 మీటర్లు, 100 మీటర్లు రన్నింగ్, లాంగ్‌జంప్, ప్రాక్టీసు చేయించడం జరుగుతుందన్నారు. అదే విధంగా పోలీస్ ఈవెంట్స్ పై అభ్యర్థులందరికీ మాక్ టెస్ట్ కండక్ట్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలపై ఫోన్ 9442818958 నెంబర్‌కు కాల్‌చేసి సంప్రదించవచ్చున్నారు.

# గృహ సారధులే జగనన్న విజయ సారధులు

**- పార్టీ బలోపేతానికి సమన్వయంతో కృషి చేయాలి - టీడీపీ దుష్ప్రచారాలతో ప్రజలు మభ్య పెడుతోంది**
**- టీడీపీని ఈ సారి ఓడిస్తే ఆ పార్టీ ఇక భూ స్థాపితమే - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ



హాజరైన కన్వీనర్లు

**పెనుకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

నేటి గృహ సారధులే రేపటి జగనన్న విజయ సారధులని వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి గెలిపించే బాధ్యత మీదేనని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. పెనుకొండ నగర పం చాయితీ, గుట్టూరు, వెంకటగిరి పాలెం, మునిమడుగు, ఎర్ర మంచి, దుద్వే బండ సచివాలయాల పరిధిలోని సచి వాలయ కన్వీన ర్లు, గృహసారధుల శిక్షణా కార్యక్రమం అమ్మవారి పల్లిలో మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజర య్యారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా చేసుకుని గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు సమన్వయంతో పని చేయాలని వారు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ మున్ముందు కూడా అందా లంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ గెలిపించాలన్నారు. చంద్ర బాబునాయుడుకు ఇవే చివరి ఎన్నికలు అయ్యేలా పని చేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు అనేక హామీలిచ్చి ఒక్కటి కూడా నెరవేర్చ కుండా ప్రజలను మోసగించారన్నారు.

ప్రతిపక్ష నాయకుడి హోదా లో సీఎం జగన్ నవరత్నాలు ప్రకటించి ప్రభుత్వం ఏర్పడ్డాక మూడున్నరేళ్లలో 98 శాతం హామీలను నెరవేర్చా రన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో మరో సారి తెలుగు దేశం పార్టీని మనం ఓడిస్తే ఆ పార్టీ భూ స్థాపితం అవుతుందన్నారు. మరోవైపు చంద్రబాబు నాయుడు ఎల్లో మీడియా ఎంత గింజుకుని ప్రచారం చేసినప్పటికీ లోకేష్ పాదయాత్రకు ప్రజా స్పందన కరువైందని ఆయన ఎద్దేవా చేశారు. లోకేష్ పాదయాత్రను ప్రజలు పట్టించుకోవడమే మానేశారన్నారు. ఇదంతా జగన్‌మోహన్‌రెడ్డి అంది స్తున్న సంక్షేమ పాలన వల్లే ప్రజలు ప్రతిపక్షాలను మద్దతు ఇవ్వడం లేద న్నారు. ప్రజల్లో జగన్‌పై వయతిరేకత ఉంటే లోకేష్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారని ఇప్పుడు ఆ పరిస్థిఇ లేదన్నారు. పరిస్థిఉలు అనుకూలంగా ఉన్నా యని మనం మరింత కష్టించి పని చేస్తే జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్న 175 స్థానాల లక్ష్యానికి చేరుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు, మండల పార్టీ నాయకులు పొగాకు రామచంద్ర, నాగలూరు బాబు, ముని మడుగు శ్రీనివాసులు, రామ్మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామా ంజినేయులు, కొండల నాయుడు, శ్యాం సుందం ౕనాయక్, వైఎస్ఆర్‌సిపి సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి తీర్చడం అంటే ఆత్మారాముని సేవించడమే

**- నిరంతర భోజన ఏర్పాట్లను ప్రారంభించిన గోనుగుంట్ల**



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న గోనుగుంట్ల

**ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

అన్నం పెట్టి ఆకలి తీర్చడం అంటే ఆత్మారాముని సేవించడమేనని ధర్మవరం మాజీ ఎమ్మెల్సీ గోనుగుంట్ల సూర్యనారాయణ అన్నారు. స్థానిక తన కార్యాలయంలో నిర్వహిస్తున్న నిరంతర భోజన ఏర్పాట్లను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరబ్రహ్మస్వరూపమైన అన్నంను అందరికీ సులభంగా అందించడమే తమ అభిమతం అన్నారు. వివిధ పనుల కోసం ధర్మవరం వచ్చిన వారితోపాటు స్థానిక పేదల ఆకలి తీర్చాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య తన కార్యాలయానికి వచ్చి తృప్తిగా భోజనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణంలో జరుగుతున్న అరాచకాలు, దౌర్జన్యాలు, కబ్జాలను అడ్డుకుని ప్రజలకు అండగా ఉంటానని గోనుగుంట్ల భరోసా ఇచ్చారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో భోజనం పెట్టి అడిగిన పని చేసిపెట్టిన గోనుగుంట్ల అన్నధాతగా పేరు గడించిన విషయం తెలిసిందే.

# కోరిన కోరికలను తీర్చే కొంగు బంగారం శ్రీ భోగేశ్వరస్వామి

**- మహిమాన్విత ప్రస్థానం శ్రీ బోగేశ్వరస్వామి ఆలయం**
**- నేడు శ్రీ బోగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు**

పామిడి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

జిల్లాలోనే అతిపెద్ద శివలింగం పామిడి బోగేశ్వరస్వామి దేవాలయంలో నిత్యపూజలు అందుకుంటుంది. కోరిన కోరికలను తీర్చే కొంగు బంగారంగా శ్రీ బోగేశ్వరుడుకి పేరు. పామిడి, జిల్లా నలుమూల నుండి పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని పూజలు చేయి స్తుం టారు.శ్రీ బోగేశ్వరస్వామి మహిమలు ఆలయంలోని మూలవిరాట్ శ్రీ బోగేశ్వరస్వామి అనేక మహిమలను కనబరిచినట్లు భక్తులు చెబుతుం టారు. భక్తిభావంతో స్వామి వారిని దర్శించుకుంటే కుష్టురోగం నయం అవు తుం దని, పిల్లలు లేని వారికి సంతానప్రాప్తి కలుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మ కం. ఎటువంటి క్లిష్ట సమస్యలు ఎదురైనా శ్రీ భోగేశ్వరస్వామిని దర్శిం చుకు ని పూజిస్తే సమస్యలు తీరిపోతాయన్నది స్వామిపై భక్తులకు ఉన్నటు వంటి నమ్మకానికి నిదర్శనం. శ్రీ భోగేశ్వరస్వామి వారి తీర్థప్రసాదాలు తీసుకు న్న ప్రతిఒక్కరి హృదయంలో స్వామి కొలువై ఉంటారని పూర్వీకులు చెబు తుం టారు. ప్రతిఏటా శివరాత్రి ఉత్సవాలకు వేలాదిమ ంది భక్తులు తం ౕలివచ్చి స్వామిని దర్శించుకుంటారు. ఆలయలంలో శివరాత్రి వేడుకలు అత్య ంత వైభవంగా జరుగుతాయి.

మాఘమాసంలో వేకువజామున ఒక్క పూట మాత్ర ౕమే పూజ జరుగుతుంది. శివరాత్రి పర్వదినాన ఐదుసార్లు అభిషే కార్చ నలను జరుపుతారు. అదేరోజున రాత్రి మహాదేవుని ఉత్స వ విగ్రహం ఉన్నటు వంటి శకటాన్ని రకరకాల పూలతో అలంకరించి విద్యుత్ దీపాల వెలుగులో పట్టణ ప్రదాన వీదులగుండా ఊరేగిస్తారు. భక్తులు, భజన మండలి సభ్యులు భక్తి గీతాలను ఆలపిస్తూ వేకువజాము వరకూ జాగరణ చేస్తారు. రోగగ్రస్థులు ఆలయంలో పూజలు చేస్తే స్వస్థత చేకూరుతుందని ప్రజల ప్రగాఢ నమ్మకం.

**ఆలయ చరిత్ర :** శ్రీ బోగేశ వరస్వామి దేవాలయాలనికి విశేష చరిత్ర వుంది. విజయనగర సామ్రాజ్యం అనంతరం 1657లో సామంతరాజు పరమేశ్వర ఆలయాన్ని నిరి ్మంచినట్లు ఇక్కడి శిలాఫలకం ద్వార తెలుస్తోంది. తన బార్య బోగవతి ద్వార ఆ రాజు శ్రీ బోగేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించినట్లు ఆదా రాలు ఉన్నాయి. ఆలయం ప్రక్కనే ఉన్నటువంటి గ్రామాన్ని బోగపట్టణం అని పిలిచేవారు. తదనంతరం శేషగ్రందిపురంగా మారింది. గతంలో పెన్నా నది ఉధృతంగా ప్రవహిస్తుండటం ద్వార ఇరువైపులా ఉన్నటువంటి ప్రాంతా లకు రాకపోకలు సాగించటానికి తీవ్ర అంతరాయం కలిగేది. పెన్నానదిని దాటి వెళ్ళేందుకు వీలుగా ఆయల ప్రాంగనం నుండి పెన్నానది ఆవలి ఒడ్డు నున్న సత్రం వరకూ భూగర్భమార్గాన్ని నిర్మించగా కాలక్రమంలో ఆమార్గం మూసు కుపోయింది. పెన్నానదికు వరదలు వచ్చినప్పుడు ఈమార్గం గుండా రాకపో కలు జరిగేవని తెలుస్తోంది. విజయనగర సామ్రాజ్యం పతనం అనంతరం ముస్లింల దండయాత్ర నేపద్యంలో హిం దూ దేవాలయాలు శిల్ప కళను రక్షించుకోవాల్సి న బాద్యత అందరిపై పడింది. హాళేబీడు (కర్ణాటక) గ్రామస్థులు అక్కడి అలయాలతో పాటు గ్రామా న్ని మట్టిలో కప్పివేయగా పురావస్తుశాఖ వారు హాళేభీడును తవ్వకాలు జరిపి వెలికితీశారు. అదేవిధంగా పామిడిని కూడా మట్టి ఇసుకతో కప్పి వే యటంతో ఆలయం ఆనవాళ్ళు లేకుండా గ్రామం సైతం కనుమరుగైంది.



శ్రీ బోగేశ్వరస్వామి దేవాలయం.



నిత్య పూజలు అందుకుంటున్న శ్రీ బోగేశ్వరస్వామి మూలవిరాట్

**పామిడికి ఆపేరేలా వచ్చింది :** పెన్నానది పక్కనే వున్న క్షేత్రపాల కొం డ(శింగరప్పకొండ)కు సమీపంలోని ఓ గ్రామమే పామిడి. ఈకొండను ఆను కుని వున్న గ్రామాన్ని క్షేత్రపాలకొండ పట్నం అనే పేరుతో పిలుస్తుం డేవారు. ఆ గ్రామంలోని ఓ కాపు కులస్థునికి ఆవుల మంద ఉండేది. ఆవుల మందను క్షేత్రపాలకొండ పట్నంకు ఈశాన్యం రెండు కిలోమీటర్ల దూరంలో (ప్రస్తుత శ్రీ బోగేశ్వర స్వామి ఆలయం వున్న ప్రాంతం) చుట్టూ అడవులు ఉండటం కార ణంగా అక్కడ ఆవులను మేతకు వదులుతుండేవారు. ఆవుల మంద నిత్యం అడవులకు పోయివస్తుండగా కొంతకాలానికి మందలోని ఒక ఆవు పెన్నానది ఒడ్డున ఒక పుట్టమీద నిలుచుని పాలు ఇస్తున్న విషయాన్ని గమనించిన కాప రి సమాచారాన్ని గ్రామస్థులకు తెలుపగా జనం తండోప తండాలుగా పుట్ట వద్దకు చేరుకున్నారు. పుట్టను ఓ పాము ముడి వేసుకుని వుండటం గమనిం చిన గ్రామస్థులు పామును తొలగించి అక్కడ తవ్వకాన్ని జరుపగా అద్బు తమైన ఆలయ గోపురం గోచరించింది. మట్టిని క్రమంగా తొలగించగా ఎకరా విస్తీర్ణంలో ఉన్నటువంటి ఆలయం బయట పడింది. ఆలయంలోని మూల విరాట్ శివలింగం నాలుగు అడుగుల ఎత్తుతో పానపట్టం ఆరు అడుగుల ఎత్తుతో చూడగానే భక్తిభావం కలిగే విదంగా గోచ ౕరించాయి. అప్పటి నుండి గ్రామస్థులు అక్కడే స్థిరపడ్డారు. గ్రామానికి పేరు లేకపోవటంతో పుట్టకు పాము ముడి వేసుకున్న ప్రాంతం కావటంతో కాలక్రమంలో పాముముడిగా, పమిడిగా, పామిడిగా రూపాంతరం చెందింది.

# ఇదేం ఖర్మరా మన రాష్ట్రానికి రాప్తాడుకు మా గ్రామానికి

**- మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్**



ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టిడిపి నేతలు

**రామగిరి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

నసనకోట పంచాయితీ కొత్తగేరి గ్రామంలో గత ప్రభుత్వంలో సిమెంటు రోడ్డు వాటర్‌ప్లాంట్ బస్టాండ్ ఆధునికరణ ప్రధానమైన రోడ్లు వేయడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వంలో తాగునీటి పైపులు ధ్వంసమైన బస్టాండ్ సమీపాన గ్రామంలో కొన్ని చోట్ల పైపులైన్లు పగిలిపోయి సంవత్సరం అయినా ఇంత వరకు వీటిని పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ గ్రామంలో 24 ఇల్లు ఆర్‌డిటి సహకారంతో కడుతుంటే ఇసుక కొరత గత ప్రభుత్వంఒ ఒక్క ట్రాక్టర్ 1100 ఉంటే ప్రస్తుత ప్రభుత్వంలో 4,500 రూపాయలు ఉందన్నారు. ఇదేం ఖర్మరా మన కొత్తగేరికి నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, తదితర విషయంపై మండల తెలుగు యువత అధ్యక్షులు ఎల్.శ్రీధర్‌నాయుడు యూనిట్ ఇన్‌చార్జ్ డి.పోతన్న బూత్ కన్వీనర్ ఎల్.శివానంద ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లింగమయ్య, మల్లారాయుడు, ముత్యాలంపల్లి నాయకులు సురేష్, కాంత స్వామి, డి.ముత్యాలు పోతన్న ఓబుళపతి, కటిక మల్లన్న స్థానిక నాయకులు రమణయ్య, నల్లప్ప, ఎస్.ముత్యాలు, చెరుకూరి రవి, కొడిదల సుబ్బారావు, శంకర, జైచంద్ర, ఆదెప్ప, పి.మురళీ తదితరులు పాల్గొన్నారు.

# కడప-అనంతపురం-కర్నూలు జిల్లాలో పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు దాఖలైన ఆరు నామినేషన్లు

**- రిటర్నింగ్ అధికారి, జిల్లాకలెక్టర్ కేతన్‌గార్గ్**



ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేస్తున్న ఎమ్మెల్సీ కత్తి శ్రీనివాసులు

**అనంతపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త బ్యూరో**

కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు ఆరు నామినేషన్లు దాఖలైనాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు.

భారత ఎన్నికల కమిషన్ వారి ఉత్తర్వుల మేరకు ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి శుక్రవారం రోజు ఆరు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు.

నేడు దాఖలైన నామినేషన్లలో కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికిగాను ఇండిపెండెంట్ అభ్యర్థులుగా (ఐదుగురు) టి.మల్లేష్‌యాదవ్, వంకిరి రామచంద్రుడు, నాగస్వరం నరసింహం, పట్టుపోగుల పవన్‌కుమార్, సల్కాపురం అమృత్‌కుమార్‌లు నామినేషన్ దాఖలు చేశారు. అలాగే ఉపాధ్యాయుల నియోజకవర్గానికిగాను ఇండిపెండెంట్ అభ్యర్థిగా కత్తి నరసింహారెడ్డి నామినేషన్ దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

03ATP17_03ATP17.qxd 17-02-2023 PM 11:13 Page 1



# నారా లోకేష్ యువగళం పాదయాత్రకు అడ్డంకులు వేస్తున్న వైసిపి

తనకల్లు, ఫిబ్రవరి17, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని సరోజమ్మ టైలరింగ్ కేంద్రం నందు శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డిశేఖర్‌రెడ్డి, తెలుగు యువత నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్రను ఆపడానికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పోలీసు లను అడ్డంపెట్టుకొని కుటీల ప్రయత్నాలు చేస్తోందని, గతంలో పాదయాత్రలు వేసిన వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలకు చంద్ర బాబు నాయుడు అడ్డంకులు సృష్టించలేదు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి సృష్టిస్తున్నాడని, ఇది నీచమైన చర్య అని, ఇటువంటి కుయుక్తులు ఎన్ని వేసినా పాదయాత్ర ఆగదని తెలిపారు. మండల మాజీ కన్వీనర్ శంకర్‌నా యుడు మాట్లాడుతూ లోకేష్‌యువగళం పేరుతో చేస్తున్న పాదయాత్రను అడ్డుకోవాలని వైసిపి ప్రభుత్వం, పోలీసులు యాత్ర ప్రారంభమైన నాటి నుండి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్‌ను చూసి తట్టుకోలేక జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం భయాందోళనలకు గురి అవుతుందని వారు అన్నారు. తెలుగుయువత మండల అద్యక్షులు కావడి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ నారాలోకేష్ పాదయాత్ర వైసిపి ప్రభుతా న్వికి వణుకు పుట్టిస్తోందని అందుకే ఎక్కడిక్కడ పోలీసులు చేతల అడ్డంకులు సృష్టిస్తూ పాదయాత్రను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, వారు తిరగనిస్తే పాదయాత్ర లేదంటే దండయాత్ర అని గుర్తుపెట్టుకోవాలని తెలుగుదేశంపార్టీ శ్రేణులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డిశేఖర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్‌నాయుడు, తెలుగుయువత మండల అధ్యక్షులు కావడి ప్రవీణ్‌కుమార్, మండల ప్రదాన కార్యదర్శి కుంచె నాగేంద్రప్రసాద్, మహబూబ్ భాషా, సొంపాలెం నాగభూషణం, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు పిజి మల్లికార్జున, జెరిపిటి రవి, దామోదర్, జియావుల పులి మహేష్, తాజ్, ఎస్సి సెల్ చిన్నప్ప, టిడిపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగు తమ్ముళ్ళు

# పిన్నేపల్లిలో కిడ్నాప్ కలకలం..!

తాడిపత్రి,ప్రభాతవార్తః యాడికి మండలం పిన్నేపల్లిలో ఓ యువతిని అపహరించడానికి కొందరు దుండగులు చేసిన ప్రయత్నం శుక్రవారం కలకలం రేపింది. శుక్రవారం మధ్యహ్నం 12 గంటలకు చోటు చేసుకున్న ఈ సంఘటన పోలీసుల్లో అలజడి సృష్టించింది. స్థానికులు తెలిపిన మేరకు వివరాలు..యాడికి మండలం పిన్నేపల్లికి చెందిన ఓ యువతికి మరో నాలుగు రోజుల్లో వివాహం జరగనుండగా అదే గ్రామానికి చెందిన భాస్కరరెడ్డి అనే వ్యక్తి ఆ యువతిని అపహరించడానికి ప్రయత్నించడంతో గ్రామంలో ఒక్కసారిగా అలజడి రేగింది. భాస్కర్‌రెడ్డి తన స్నేహితుడితో కలిసి ఆ యువతి ఇంటిలోకి ప్రవేశించి అపహరించడానికి ప్రయత్నించగా సదరు యువతి తప్పించుకోవడానికి ప్రయత్నించింది. ఆమెపై చేయి చేసుకొని బల వంతగా తీసుకొని వస్తుండగా వీధిలోని పలువురు మహిళలు గట్టిగా అడ్డు కున్నారు. దీంతో భాస్కరరెడ్డి వెంట వచ్చిన వ్యక్తి గన్ చూపించి భయ భ్రాం తులకు గురి చేశాడు. అయినప్పటికీ మహిళలు అడ్డు తొలగక పోవడం, గ్రామస్థులు పెద్ద ఎత్తున గుమిగూడటంతో ఇద్దరు నిందితులు పారిపోయారు. విషయం తెలియక అద్దెకు వచ్చిన యాడికికి చెందిన కారు డ్రైవరు భయపడి నిందితులను అక్కడే వదిలేసి కారుతో సహా ఇంటికి వెళ్లిపోయాడు. ఆలస్యంగా సమాచారం అందుకున్న పోలీసులు పిన్నే పల్లికి చేరుకొని విచారణ చేపట్టారు. పోలీసులు కారును, డ్రైవరును స్టేషన్‌కు తరలించి ప్రాథమిక సమాచారం తెలుసుకున్నారు. అనంతరం గాలింపు చర్యలు చేపట్టారు. భాస్క రరెడ్డి, ఘటనానంతరం తోడు గా వెళ్లిన వెంకటరాముడు రాయలచెరువు చెరువు వద్ద ఉన్నట్లు సమాచారం రావడం తో పోలీసులు అప్రమత్తమై అక్కడికి చేరుకున్నారు. అయితే అప్పటికే భాస్కరరెడ్డి పారిపోగా అక్కడ వెంకట్రాముడు మాత్రమే కనిపించడంతో విచారణ నిమిత్తం అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం కారుతో పాటు, డ్రైవరు రంగనాథ, వెంకట్రాముడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. అపహరణ యత్నానికి కారకులైన ప్రధాన నిందితు లిద్దరూ పరారీలో ఉన్నారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టనున్నట్లు ఎస్సై గురు ప్రసాద్‌రెడ్డి తెలిపారు.


నిందితులు వాడిన వాహనం

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికై దశలవారిగా పోరాటం

గాండ్లపెంట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:
అపరిసంస్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి దశల వారిగా పోరాటం చేస్తామని మండల ఏపిటిఎఫ్ నాయ కులు పేర్కొన్నారు. ఏపిటి ఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపమేరకు రాష్ట్ర అధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ కార్యాలయంలో పలువురు ఉపాధ్యాయులు వినతీ పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఏపిటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సిపిఎస్‌ను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే ఇవ్వాలని, 3,4,5 తరగతలు విలీనాన్ని వెంటనే రద్దు చేయాలని, ప్రతి నెల 1వ తేదిన జీతాలు ఇవ్వాలని, తదితర డిమాండ్‌లను పరిష్కరించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆదిభయన్న, రాష్ట్ర కౌన్సిలర్లు రాజశేఖర్, రమణారెడ్డి, ఏపి టిఎఫ్ మండల అధ్యక్షులు రామ్మోహన్, ప్రదానకార్యదర్శి రమేష్‌కుమార్, ఎపిటిఎఫ్ నాయకులు రమణారెడ్డి, మహబూబ్ బాషా, శివారెడ్డి, సునీల్, కరుణాకర్, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.


తహసిల్దార్ కార్యాలయంలో వినతీపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నేడు పంఛరత్నాల డ్రామా - అందరూ ఆహ్వానితులే

నల్లచెరువు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:
మండల పరిధిలోని పంతులచెరువు పంచాయతీలో గల ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర నేడు మహాశివరాత్రి పండుగను పురష్క రించుకొని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ఆధ్వర్యంలో పంఛరత్నాలు డ్రామా కార్యక్రమం రాత్రి 9 గంటలకు ప్రారంభమ వుతుంది. కావున భక్తాధులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పంతులచెరువు సర్పంచ్ స్వర్ణలత, రమణారెడ్డి, ఎంపిపి రమణారెడ్డి, జెడ్పిటిసి అనితమ్మ విశ్వనాథరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు కుర్లి జయచంద్రారెడ్డి, బిసి సెల్ లక్ష్మీపతియాదవ్, కరీం భాషా, గ్రామసు్తలు కోరుతున్నారు.


ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి

## నరమృగవాహనంపై దర్శనమిచ్చిన శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త
పట్టణంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీరాజరాజేశ్వ రిదేవి అమ్మవార్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారు నరమృగవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో స్వామివారికి, అమ్మ వారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగా ధర్‌శర్మ, శంకర య్యశర్మ, గిరిశర్మలు అభిషే కాలు, అర్చనలు తదితర పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. శ్రీసీతారా ములు, నవగ్ర హాలకు చంద్రశేఖర్‌శర్మ, నందు స్వామిలు పూజలు నిర్వహించారు. రాత్రి శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి నరమృ గవాహనంపై పురవీధుల్లో మేళతాళాల మధ్య భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార క్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పోలిశెట్టి ఆంజనేయులు, సభ్యులు రాఘవేంద్రారెడ్డి, రమేష్, హరిప్రసాద్, భగీరథమ్మ, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.


నరమృగవాహనంపై శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి

## పలు వివాహవేడుకులకు హాజరైన కేతిరెడ్డిహర్షవర్ధన్‌రెడ్డి


వధూవరులతో కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త
అనంతపురం జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన పలు వివాహ వేడుకలకు యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఆయన నూతన వధూ వరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ వేడుకల్లో ఆయనతో పాటు పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనపర్తిలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ శ్రేణుల ధర్నా


నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ శ్రేణులు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త
మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా నగరంలో టిడిపి శ్రేణులు భగుగమన్నాయి. శుక్రవారం సాయంత్రం నల్లరిబ్బన్లు కట్టుకుని టార్చిలైట్ల వెలుతురులో నిరసన తెలిపారు. వైసీపీ అరాచకాలురాష్ట్రంలో మితిమీరుతున్నాయని, ప్రతిపక్షాలను అణచాలని చూస్తున్నాయని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మారుతికుమార్‌గౌడ్, దేవళ్ల మురళీ, సరిపూటి రమణ, డిష్ నాగరాజు, కూచి హరి, ముక్తియార్, గుర్రం నాగభూషణ, కృష్ణవేని తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌జేడి ప్రతాప్‌రెడ్డిపై దాడి పిరికిపందల చర్య

నంబులపూలకుంట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:
అనంతపురం ఆర్‌డిటి గెస్ట్ హౌస్‌లో ఉన్న ఎస్‌సిఈఆర్‌టి డైరెక్టర్, కడప ఆర్‌జేడి ప్రతాప్‌రెడ్డిపా ఏఐఎస్‌ఎఫ్ నాయకులు దాడికి దిగడం పిరికిపందల చర్య అని వైఎస్‌ఆర్‌టిఎఫ్ నంబులపూలకుంట నాయకులు ఆంజినేయులు నాయక్, వెంకటరామిరెడ్డిలు విమర్శించారు. విద్యాశాఖలో ఎన్నో అత్యున్నత పదవులు చేపట్టి ఆ పదవులకే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. విద్యాశాఖలో అనునిత్యం ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద,బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడే పాఠ్యప్రణాళికలను రూపొందించడంలో కృషి చేశారని తెలిపారు. ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ఏవైనా ఉంటే ఎన్నికల సంఘానికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలి, అలా కాకుండా ప్రత్యక్షంగా దాడికి దిగడం ఎంత వరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. దాడికి పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌టిఎఫ్ నాయకులు శంకర్‌రెడ్డి, జయకుమార్ నాయక్, పుర్ణానందరెడ్డి, ప్రసాద్, శ్రీనివాసులు, అశోక్ కుమార్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## గొడవలు పడకుండా ప్రశాంతంగా జీవించాలి - సిఐ


గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఐ వేణుగోపాల్

యల్లనూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త
గ్రామాల్లో గొడవలు పడకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవించాలని సిఐ వేణుగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం మండల ంలోని అచ్చుతాపురం గ్రామంలో నాకాబంది నిర్వహించారు. ముం దుగా అనుమానం వున్న వారి ఇళ్లతో పాటు రౌడీషీటర్ల ఇళ్లు, ట్రబుల్‌మాంగర్స్ ఇళ్లలో క్షుణ్ణ ంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సిఐ గ్రామస్తులతో గ్రామసభ ఏర్పాటు చేసి వారితో మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలకు గొడవలు పడకుండా ప్రశాంతంగా వుండాలన్నారు. ఏమైనా సమస్యలు వుంటే మా దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తామన్నారు. గ్రూప్ రాజకీయాలు చేయడం, ఫ్యాక్షన్ కార్యకలాపాల జోలికి వెళ్లకుండా మంచిగా వుండి పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని, గ్రామాల్లో అందరూ కలిసి మెలిసి వుండాలన్నారు. చట్టాన్ని ఎవరూ అతిక్రమించరాదని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రామకృష్ణ, వెంకటప్రసాద్, హెడ్‌కానిస్టేబుల్ వెంకటరాముడు, కానిస్టేబుళ్లు మారుతి, నాగరాజు, బాలరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేలకొరిగిన IIకెవి విద్యుత్ స్తంభాలు

### - ఇబ్బందుల్లో రైతులు

ముదిగుబ్బ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని చెరువుకట్ట సమీపంలో 11కెవి విద్యుత్ స్తంభాలు శుక్రవారం విరిగిపోయి నేలకొరగడంతో గుంజేపల్లి ఫీడర్‌లో వున్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్బంగా రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం చేతికి అందే దశలో పంటలు వున్నాయని, లో ఓల్టేజి సమస్యలతో తరుచూ మరమ్మతులు చేపడుతున్నా సరైన ఓల్టేజి రాకపోవడంతో పంటలకు నీరు పెట్టాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగటిపూట నాలుగు గంటలు, రాత్రి పూట ఐదు గంటలు విద్యుత్ సరఫరా ఇవ్వాల్సి వుండగా ఓల్టేజి కారణంగా మోటర్లు అడకపోవడం, స్టార్టర్లు కాలిపోవడం, మోటర్లు కాలిపోవడం తరుచూ జరుగుతున్నాయని వారు వాపోయారు. ప్రస్తుతం ఇలా వుండగా త్రీఫేస్ సరఫరా అయ్యే స్తంభాలు నేలకొరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అయితే ప్రస్తుతం ఓ ఓల్టేజి కారణంగా పంటలు దెబ్బతింటున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మెరుగైన విద్యుత్‌సరఫరా అందించాలని రైతులు కోరుతున్నారు.


నెలకొరిగిన II కెవి విద్యుత్ స్తంభం

## ఫోక్సో కేసులో ఒకరికి ఐదేళ్ల జైలుశిక్ష - రూ.2 వేలు జరిమానా

పుట్లూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త
పుట్లూరు పోలీసుస్టేషన్ పరిధిలో గత ఏడాది కిందట జరిగిన ఫోక్సో కేసులో ఒకరికి 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 2 వేల రూపాయల జరిమానా విధిస్తూ అనంతపురం ఫోక్సో కేసుల స్పెషల్ కోర్టు జడ్జి టి.రాజ్యలక్ష్మి తీర్పు వెలువరించారు. ఈ ఘటనపై పుట్లూరు పోలీసుస్టేషన్‌లో గత ఏడాది ఫిబ్రవరి 15వతేదీన కేసు నమోదు చేశారు. సిఐ మల్లికార్జునగుప్తా దర్యాప్తు చేపట్టి ఈ కేసులో చార్జ్‌సీట్ దాఖలు చేశారు. అన్ని కోణాల్లో ఈ కేసును సమగ్రంగా విచారించిన జడ్జి నిందితుడు రాజగోపాల్‌రెడ్డికి 5 సంవత్సరాల జైలు శిక్ష, 2 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. దర్యాప్తు అధికారిని మరియు ప్రాసిక్యూషన్ తరుపున వాధించిన స్పెషల్ పిపి విద్యావతి, కోర్టు హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మయ్యను జిల్లా ఎస్పి డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ప్రత్యేకంగా అభినందించారు.

# తెదేపా పట్టభద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థికి ఓటు వేయాలని తెదేపా నాయకులు ప్రచారం

ఆత్మకూరు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త
ఆత్మకూరు మండల కేంద్రంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి తెదేపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం మండలంలోని సింగంపల్లి,తలుపూరు, వడ్డిపల్లి, వై.కొత్త పల్లి,పంపనూరు గ్రామాలల్లో ఓటువేయ్యాలని మండల తెదేపా మండల కన్వీనర్ శ్రీనివాసులు,హిందుపూరం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశంక్‌చౌదరి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.ఈ సందర్భంగా స్థానిక తెలుగు దేశం నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలల్లో, ప్రభుత్వ,ప్రవేట్ ఆఫీసులల్లో గల పట్టుభద్రులను కలసి తెదేపా బలపరిచిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి స్థానాన్నికి మార్చి 13న జరుగు ఎన్నికల్లో రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీనివాసులు,క్లటర్ ఇన్‌చార్జ్ కృష్ణమోహన్ చౌదరి,నాయిబ్రాహణ ప్రతినిధి ఆనంద్,మహిళ నాయకరాలు పెద్దలక్ష్మమ్మ,చెన్నమ్మ,శ్రీనివాసరెడ్డి ,శ్రీరాంరెడ్డి,నాగార్జున,భాస్కర్‌నాయక్ ,లక్ష్మినారాయణ,రవితేజ,మురళి, రవి,నరసిం హచౌదరి,రామాంజినే యులు, నాగన్న,హనుమంతు, మండల అధ్యక్షులు పూల ఓబుళపతి, రాందాసు, అక్కులప్ప,ఆద్దెప్ప,బాబా,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


తెదేపా ఎమ్మెల్సీఅభ్యర్థి ఓటువేయాలని ప్రచారం

## ఆర్‌జెడి ప్రతాప్‌రెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త
ఆర్‌జెడి ప్రతాప్‌రెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని తాడిపత్రి పట్టణ ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం వారు పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం మా ట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఏదైనా ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోవాలే తప్పా దాడి చేయడం దుర్మార్గం మరియు పిరికితనచర్యన్నారు. ఆర్‌జెడి ప్రతాప్‌రెడ్డికి నైతికమద్దతు తెలియచేస్తున్నామన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని వారు అధికారులను కోరారు. లేకుంటే తాడిపత్రి పట్టణంలో ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగవీరారెడ్డి, జి.నాగపీరయ్య, ఆంజనేయులు, బాబయ్య, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం పాల్గొన్నారు.

# వడ్డే వెంకట రాముడు కుటుంబానికి ఆర్థిక సాయం

అనంతపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త బ్యూరో
అనంతపురం నగరంలో 27వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు లారీడ్రైవర్ వడ్డే వెంకట నారాయణకి రెండు కాళ్లు విరిగాయి. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్, అతనికి తక్షణ సహాయం కింద 5వేలరూపాయలు పంపినీ చేయడం జరిగింది. వీటితోపాటు అర్బన్ బ్యాంకువైస్ చైర్మన్ బోయ కృష్ణకుమార్ నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోమాజీ కాపు కార్పోరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్, బోయ కృష్ణకుమార్, మణికంఠబాబు, చెక్కా నాగేంద్రబాబు, ఎన్‌బికె ఫ్యాన్స్ అధ్యక్షులు, మార్కెట్ శ్రీధర్ డిష్ ప్రకాష్, అశోక్‌నగర్ నారాయణస్వామి, మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి వైఎస్ జీలాన్‌బాషా, పిఎన్.రాజు, పోతులయ్య, సునీల్‌రాయల్, ఎరిస్వామి, ఫకృబి, చంద్రమ్మ, సుకన్య తదితరులు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ.. మెరుగైన వైద్యసేవలు అందించుకోవాలని సూచించారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న జెఎల్ మురళీ

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతి


తహశీల్దార్‌కు వినతిపత్రం అంద చేస్తున్న దృశ్యం

నార్పల రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త
ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవా రం తహశీల్దార్ నారాయణ స్వా మికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏపిటిఎఫ్ నాయకులు మా ట్లాడుతూ సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలని, పెండింగ్‌లో వున్న డిఎలు చెల్లించాలని, ప్రత నెలా 1వతేదీ జీతాలు చెల్లించాలని, మున్సిపల్ ఉపాధ్యా యులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిటి ఎఫ్ మండల అధ్య క్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి హనుమంతు, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు శివారెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మణ, సీనియర్ కార్యకర్తలు ఉజ్జినప్ప, నారాయణస్వామి, చంద్రమౌళి, రాజు, కార్యవర్గసభ్యులు హైదర్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

## టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తు చేసుకోండి

కొత్తచెరువు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త
టిసిసి2023 సంవత్సరానికి గాను టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి ఓ ప్రకటనలో కోరారు. డ్రాయింగ్, హ్యాండ్‌లూమ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్, కోర్సుల కొరకు అర్హత పరీక్షలకు ఏప్రిల్ నెలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాకుండా ఇతర రాష్ట్రాలు, బోర్డులు జారీ చేసిన ఉత్తీర్ణత సర్టిఫికెట్లు కలిగి ఉన్న అభ్యర్థులు పైన పేర్కొన్న కోర్సులకు సాంకేతిక పరీక్షల కొరకు దరఖాస్తు చేసుకోవడానికి అమరావతిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ నుండి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులు 6వ తరగతి ఆపై ఉత్తీర్ణత సాధించిన వారు లోయర్ గ్రేడ్‌కు అర్హులని, లోయర్ గ్రేడ్ టెక్నికల్ పరీక్ష లేదా తత్సమానమైన పరీక్షలలో ఉత్తీర్ణులైన వారు సంబంధిత హయ్యర్ గ్రేడ్ పరీక్ష వ్రాయడానికి అర్హులన్నారు. ఈ పరీక్షలకు హాజరు కావాలనుకునే అభ్యర్థులు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఈ నెల 9వ తేదినుండి అందుబాటులో ఉంచిన దరఖాస్తు ఫార్లాను డౌన్‌లోడ్ చేసుకొని అప్లికేషన్‌ను ఈ నెల 25వ తేది లోగా శ్రీసత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం, కొత్తచెరువు నందు తప్పనిసరిగా సమర్పించాలని ఆమె తెలియజేశారు.

# పోలీసుస్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్‌పి

అమడగూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త
అమడగూరు పోలీసుస్టేషన్‌ను శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లా డిఎస్‌పి డాక్టర్ యశ్వంత్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నాటక సరిహద్దుల్లో వున్న అమడగూరు మారుమూల ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా వుంచాలన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో అలసత్వం వహించరాదన్నారు. ముఖ్యంగా కర్నాటక నుండి మద్యం సరఫరా చేస్తున్నా, విక్రయిస్తున్న వారిపై నిఘా పెట్టాలన్నారు. తెలిసీ తెలియనట్టుగా పోలీసు సిబ్బంది ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చట్టం ఎవరి చుట్టం కాదని మన విధులు సక్రమంగా నిర్వహించాలని అప్పుడే పోలీసు వ్యవస్థకు మంచి పేరు వస్తుందన్నారు. శివరాత్రి పండుగ సందర్భంగా రాత్రి సమయాల్లో జాగారాల్లో యువకులు జూదం, గొడవలకు ఎలాంటి చోటు ఇవ్వకూడదని, అలాంటి వాటికి ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు చేపడతామని డిఎస్‌పి పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో నల్లమాడ సిఐ నిరంజన్‌రెడ్డి, స్థానిక ఎస్ఐ వెంకటనారాయణ, హెడ్‌కాని స్టేబుల్ సుధాకర్, భాస్కర్, రమేష్, చంద్ర, రత్నాకర్, మున్ని, భార్గవ్, తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న డిఎస్‌పి

## ఎన్నికల కోడ్ దృష్ట్యా పంచాయతీ సమావేశం వాయిదా వేశాం

### -సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త
ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ (నియమావళి) అమలులో ఉన్నందున మేజర్ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశాన్ని వాయిదా వేసినట్లు సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ తెలిపారు. కోడ్ అమలులో ఉన్నందున ఏవైనా సమావేశాలు నిర్వహించాలంటే ముందుగా ఎన్నికల అధికారులు అనుమతులు తీసుకోవాల్సి ఉండటంతో శుక్రవారం నిర్వహిం చాల్సిన సమావేశానికి ఎలాంటి అనుమతులు తీసుకోని దృష్ట్యా అధికారుల సూచనల మేరకు వాయిదా వేయడం జరిగిందని వారు వివరించారు.

మహారాజశ్రీ అనంతపురం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.P.No:10/2022 in O.S.No: 261/2017
Between :
బి.ఆదినారాయణ ...పిటీషనర్ /డి.హెచ్.ఆర్
మరియు
పి.నారాయణస్వామి ..రెస్పాండెంట్/డి.హెచ్.ఆర్
నోటీస్ టు జె.డి.ఆర్
To
పి.నారాయణస్వామి, తండ్రి :పి.పుల్లయ్య, డోర్ నెం.ఏంఐజి. 68, ఎ.పి.హెచ్.బి.కాలనీ, అనంతపురం.
పై నెంబరు EPలో J.Dr. అయిన మీ హాజరు నిమిత్తము 06/03/2023వ తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గాని, లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
పి.నాగిరెడ్డి, డి.హెచ్.ఆర్. అడ్వకేట్, అనంతపురం

